27-12-2004

**ఆర్‌బిఐ/2004-05/315**

డిసిఎమ్ (ప్లానింగ్) నెం. జి 31/10-3.00/04-05

కరెన్సీ చెస్టులు నిర్వహిస్తున్న బ్యాంకులు

(పట్టిక ప్రకారం)

ఆర్యా

**నాణేలను అంగీకరించకపోవడం**

బ్యాంకు శాఖలు నాణేల అంగీకరించడం గురించిన 5-4-2004 నాటి లేఖ (డిసిఎమ్ (ఆఎమ్ఎమ్‌టి) నెం. 1181/11.37.01/03-04)లోని నిర్దేశాలను/సూచనలను గమనించండి. 22.11.2004న రిజర్వు బ్యాంక్ ఉద్యోగుల కళాశాలలో జారీ కార్యాలయాల ప్రాంతీయాధికారుల, చెస్టు నిర్వహణ బ్యాంకుల సీనియర్ అధికారుల సమావేశంలో ఇతర అంశాలతో పాటు వాణిజ్య బ్యాంకు శాఖలు నాణేలు తీసుకోకపోవడంవల్ల ప్రజలు పడే కష్టాలు ప్రస్తావనకు వచ్చాయి.

2. బ్యాంకు శాఖలు నాణేలు అంగీకరించక పోవడం గురించి మాకు ప్రత్యక్షంగా/ పరోక్షంగా ఫిర్యాదులు అందడంవల్ల మళ్ళీ మేం ఇప్పుడు అన్ని శాఖలను అన్ని సంఖ్యల్లో నాణేలను కవుంటర్లలో డిపాజిట్‌గా వచ్చినా / మారకం కోసం వచ్చినా అంగీకరించమని మీరు మీ శాఖలన్నింటికి తక్షణ ఆదేశాలు ఇవ్వమని కోరుతున్నాము. ప్రజలకు ఈ సమాచారాన్ని నాణేలు అంగీకరిస్తున్నట్లుగా - శాఖలోపల, బయట ప్రదర్శన ప్రకటన సముచితంగా ప్రదర్శించాలి.

3. కవుంటర్లలో నాణేలు స్వీకరించడానికి పెద్ద సంస్థలలో, దేవాలయ నగరాల్లో/శాఖల ఆవరణలో సార్టింగ్ యంత్రాలను నెలకొల్పవచ్చు. ఇదివరకే చెప్పనట్లుగా ప్రస్తుతం అమలులో ఉన్న విధానాన్ని పాటించి ముందుగా తెలిపి హైదరాబాదు/కోల్‌కత్తా/ ముంబయిలలో ఉన్న ప్రభుత్వ టంకశాలకు అల్యూమినియం 5 పైసలు, 10 పైసలు, 20 పైసలు, అల్యూమినియం కాంస్యం 10 పైసలు, ఉక్కు 10 పైసలు, కూప్రొనికెల్ 25, 50 పైసలు, రూపాయి నాణేలను జమచేయవచ్చు. 25 పైసల, 50 పైసల, రూపాయి ఉక్కు నాణేలను, క్యూప్రొనికెల్ నాణేలను రూ. 2, రూ. 5లలో మళ్ళీ చెలామణిలో తెచ్చే యత్నాలు జరుగుతున్నాయి. నాణేలకు ఒకవేళ డిమాండ్ తగ్గితే సర్కిల్‌లో ఉన్న జారీ విభాగాన్ని నాణేల రెమిటెన్స్ కోసం అడగవచ్చు.

4. అన్ని బ్యాంకు శాఖలకు ప్రజల నుంచి ఏ పరిమితులు లేకుండా నాణేలు అంగీకరించి

ఇబ్బందులకు గురి చేయకుండా ఉండాలని మళ్ళీ ఒకసారి తగిన సూచనలివ్వండి.

5. దయచేసి అందినట్లు తెలపండి. ఈ విషయంలో మీరు తీసుకొన్న చర్య తెలియజేయండి.

మీ విధేయుడు

(యు.ఎస్.పాలివాల్)

చీఫ్ జనరల్ మేనేజర్

27-12-2004 నాటి డిసిఎమ్(ప్లానింగ్) నెం.జి. 31/10.3.00/2004-05

లేఖలో పేర్కొన్న బ్యాంకుల పట్టీ

| క్ర.సం. | బ్యాంకుల పేర్లు | క్ర.సం. | బ్యాంకుల పేర్లు |
|---|---|---|---|
| | ప్రభుత్వరంగ బ్యాంకులు | | ప్రయివేట్‌రంగ బ్యాంకులు |
| 1. | అలహబాద్ బ్యాంకు | 1. | బ్యాంక్ ఆఫ్ పంజాబ్ లిమిటెడ్ |
| 2. | బ్యాంక్ ఆఫ్ బరోడా | 2. | ది బ్యాంక్ ఆఫ్ రాజస్థాన్ లిమిటెడ్ |
| 3. | బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర | 3. | కాథొలిక్ సిరియన్ బ్యాంక్ లి. |
| 4. | సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 4. | ది ధనలక్ష్మి బ్యాంక్ లి. |
| 5. | దేనా బ్యాంక్ | 5. | ది ఫెడరల్ బ్యాంక్ లి. |
| 6. | ఇండియన్ బ్యాంక్ | 6. | హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లి. |
| 7. | పంజాబ్ సింధ్ బ్యాంక్ | 7. | ఐసిఐసి ఐ బ్యాంక్ లి. |
| 8. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 8. | ఐడిబిఐ బ్యాంక్ లి. |
| 9. | ఆంధ్ర బ్యాంక్ | 9. | ది జమ్మూ కాశ్మీర్ బ్యాంక్ లి. |
| 10. | కనరా బ్యాంక్ | 10. | ది కర్నాటక బ్యాంక్ లి. |
| 11. | బ్యాంక్ ఆఫ్ ఇండియా | 11. | ది కరూర్ వైశ్య బ్యాంక్ లి. |
| 12. | కార్పొరేషన్ బ్యాంక్ | 12. | ది లక్ష్మి విలాస్ బ్యాంక్ లి. |
| 13. | ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ | 13. | ది సౌతిండియన్ బ్యాంక్ లి. |
| 14. | ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ | 14. | తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్‌లి. |
| 15. | పంజాబ్ నేషనల్ బ్యాంక్ | 15. | యుటిఐ బ్యాంక్ లి. |

| | | | |
|---|---|---|---|
| 16. | సిండికేట్ బ్యాంక్ | 16. | ది ఇంగ్ వైశ్య బ్యాంక్ లి. |
| 17. | యుకో బ్యాంక్ | 17. | స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ |
| 18. | యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 18. | రాజస్థాన్ సహకార బ్యాంక్ లి. |
| 19. | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | | |
| 20. | విజయా బ్యాంక్ | | |
| 21. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ & జయ్‌పూర్ | | |
| 22. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ పటియాల | | |
| 23. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ | | |
| 24. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ | | |
| 25. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ | | |
| 26. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావంకూర్ | | |
| 27. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర | | |